# సబ్ ప్లాన్ కింద గిరిజనులకు రూ.17,169 కోట్లు కేటాయింపు

- గతంలో ఖర్చు చేయని రూ.1,296 కోట్లు క్యారీ ఫార్వర్డ్
- పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదు
- ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క

**కొత్తగూడెం మే 31నవభూమి ప్రతినిధి:** పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు తూచా తప్పకుండా ఖర్చు చేస్తున్నాం, సబ్ ప్లాన్ కింద గిరిజనులకు రూ.17,169 కోట్లు కేటాయించాం, గతంలో ఖర్చు చేయని రూ.1,296 కోట్ల నిధులు క్యారీ ఫార్వర్డ్ చేశామని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. పాల్వంచ మండలం కిన్నెరసానిలో జరుగుతున్న బునియాది కార్యకర్త సమావేశంలో శనివారం ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఆత్మగౌరవం, సమ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే సాధ్యం, అందుకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టాం. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ఏ ఇంటికి ఏ పథకాలు అందుతున్నాయి, ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో పూర్తి వివరాలను త్వరలో ఇంటింటికి పంపిణీ చేస్తామని వివరించారు. నాయకులుగా సంక్షేమ పథకాలపై ప్రచారం చేయండని పిలుపునిచ్చారు. పథకాలకు అర్హులతో దరఖాస్తులు చేయించాలన్నారు. గిరిజనుల అవసరాలు ఏంటో తెలుసుకొని ఆ వర్గాల నాయకులను ఒకచోట చేర్చి ఏఐసిసి ద్వారా అమలు చేసేందుకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని




వివరించారు. ధరణి పేరుతో అసైన్డ్ భూములను హస్త గతం చేసుకుంటుంటే ఆందోళనలు చేశాం ధరణిని బంగాళాఖాతంలో వేస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చాం భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా వెయ్యి కోట్ల నిధులు కేటాయించామని, దేశ చరిత్రలోనే ఇది ఓ రికార్డన్నారు. అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేందుకు ఇందిరా సౌర గిరిజన వికాసం తీసుకువచ్చాం. 6.70 లక్షల ఎకరాలను 12,500 కోట్లు ఖర్చు చేసి సాగులోకి తీసుకువస్తాం. గిరిజనుల హక్కులు ఆత్మగౌరవం కాపాడేందుకే నల్లమల్ల డిక్లరేషన్ తీసుకువచ్చామని తెలిపారు.

# ఎంపీ, ఎమ్మెల్యేలు, నేతలతో మీనాక్షి నటరాజన్ సమావేశం





**కొత్తగూడం / పాల్వంచ మే 31 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పాల్వంచ లో ఎమ్మెల్యే, ఎంపీ లు లతోశనివారం సమావేశ మయ్యారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్ష మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, నియోజక వర్గ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎన్నికల్లో ఓటమిపాలైన వారితో కూడా మీనాక్షి నటరాజన్ ముఖా ముఖి మాట్లాడారు

# మీనాక్షి నటరాజన్‌తో మంత్రి తుమ్మల భేటీ

**కొత్తగూడెం మే 31 నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో రాష్ట్ర వ్యవసాయ
శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం పాల్వంచ లో కొద్ది సేపు సమావేశం అయ్యారు.




# నిజామాబాద్‌లో జూన్21, 22 తేదీల్లో టియుసిఐ రాష్ట్ర మహాసభలు









# నవభూమి జిల్లా అనుబంధం

1 జూన్,2025 ఆదివారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


# శేషజీవితాన్ని సంతోషంగా గడపండి

- ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం మే 31 నవభూమి ప్రతినిధి:** పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్ఐలు, ముగ్గురు ఏఎస్సైలు ఒక హెడ్ కానిస్టేబుల్ ను శనివారం ఎస్పీ రోహిత్ రాజా హేమచంద్రాపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సెల్వ రాజు, కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న మస్తాన్ రావు,అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వర్లు, కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఎస్తేరు రాణి, బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న నారాయణరావు, చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న మధుసూదన్ రావు పదవి విరమణ పొందిన ఈ ఆరుగురు అధికారులను ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా సత్కరించారు. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను ఎస్పీ తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సుమారు 40 ఏళ్ల పాటు పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరుపై చెక్ డ్యాం నిర్మాణం చేపట్టాలి

**గార్ల, నవభూమి, మే 31:** గార్ల మండలం ముల్కనూరు సమీపంలోని మున్నేరు పై చెక్ డ్యాంతో పాటు పంట కాల్వల నిర్మాణం చేపట్టాలని గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ నేతృత్వంలో మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య లకు విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పాల్వంచ కిన్నెర సాని ప్రాజెక్టు సమీపంలోని గురుకుల పాఠశాల ఆవరణలో శనివారం పర్యటనకు వచ్చిన పొంగులేటి, కోరం కనకయ్య లకు అందించిన వినతి పత్రం ప్రతులను స్థానిక విలేఖరులకు అందించారు. పాకాల ఏరు లో వృధా పోతున్న నీటిని సాగు నీటి వినియోగం కోసం చెక్ డ్యాం, పంట కాలువల నిర్మాణం వల్ల వందలాది ఎకరాలకు సాగునీరు అంది ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. కాగా గత కొన్ని దశాబ్దాలుగా కార్య రూపం దాల్చిన రాం పురం సమీపంలోని పాకాల ఏటిపై హైలేవల్ వంతెన నిర్మాణం చేపట్టి గార్ల మండలం రాం పురం, మద్ది వంచ గ్రామపంచాయతీ ప్రజలకు, కురవి, డోర్నకల్, మహబూబాబాద్ మండలాల ప్రజలకు రహదారి సదుపాయం కలుగుతుందని వారు ఆ వినతి పత్రం లో విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన మంత్రి శ్రీనివాస రెడ్డి పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి నిధుల కేటాయింపు జరుపుతామని హామీనిచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్ల మాజీ ఎంపీపీ లు మాలోతు వెంకట్ లాల్, భట్టు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, మన్నేపల్లి సైదయ్య, జాస్తి సత్య నారాయణ, సాగర్ బాబు,ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, గార్ల సొసైటీ డైరెక్టర్ శీలం శెట్టి ప్రవీణ్ కుమార్, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా అశోక్, గార్ల మాజీ సర్పంచ్ బన్సీలాల్ , కాంగ్రెస్ పార్టీ గార్ల పట్టణ అధ్యక్షుడు పల్ల నర్సయ్య, గంగా వత్ రాం సింగ్,షేక్ యాకుబ్ పాష, లెనిన్, మోతీలాల్, చాంద్ మల్, తదితరులు పాల్గొన్నారు



## సొసైటీలో ఎరువుల నిలవలు ఉండాలి



**టేకులపల్లి మే 31 నవభూమి ప్రతినిధి:** రైతులకు యూరియా కొరత లేకుండా సొసైటీలో యూరియా నిలువలు ఉండాలని రైతులకు కావలసినన్ని యూరియా బస్తాలు అందజేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు పేర్కొన్నారు. శనివారం ఆయన టేకులపల్లి మండలంలో పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఎరువులు విత్తనాల దుకాణాలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. వాటితోపాటు టేకులపల్లి లోని బేతంపూడి సొసైటీని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత సొసైటీతో పాటు ఎరువుల దుకాణ యజమానులపై ఉందని ఆయన తెలిపారు. ఆయా దుకాణాల్లో సొసైటీలో ఏ ఎరువులు ఉన్నాయో ఏ మేరకు నిలువలు ఉన్నాయో, వాటి వివరాలు రిజిస్టర్, స్టాక్ బోర్డులు వాటి రేట్లు తదితర అంశాలను ఆయన పరిశీలన చేశారు. ఆయన వెంట స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

## యోగ వల్ల మానసిక ఒత్తిడి ఆరోగ్యం పదిలం





**తిరుమలాయపాలెం నవభూమి 31-** యోగా వల్ల,ప్రాణాయామము చేయడం వల్ల మానసిక వత్తిడి మరియు ఆరోగ్యం సమతుల్యంగా ఉంటాయని యోగా శిక్షకులు ఎన్ శ్రీకాంత్ టి ప్రసన్న అన్నారు శనివారం ఖమ్మం నగరంలో11 వ అంతర్జాతీయ యోగా డే 2025 దశాబ్ది ఉత్సావాలలో భాగంగా ఈ రోజు 31.05.2025 న ముస్తఫా నాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖమ్మం వారి ఆధ్వర్యంలో యోగా శిక్షకులు శ్రీకాంత్, టి ప్రసన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కి వచ్చిన 30 మంది రోగులతో ప్రాణాయామము యోగా చేయించినారు ఈ కార్యక్రమం లొ డాక్టర్ కె. రమేష్, హెచ్ఈఓ సత్యనారాయణ,స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్స్, ఆశ కార్యకర్తలు నాగమణి, రమణ, శశికల, నిర్మల, విజయ, పాల్గొన్నారు

## రిటైర్ ఎస్సైకు సన్మానం

**కొత్తగూడెం మే 31 నవభూమి ప్రతినిధి:** త్రీ టౌన్ ఎస్సైగా పని చేసి శనివారం రిటైర్ అయిన ఎస్సై గారపాటి మస్తాన్ రావును గొల్లగూడెం యూత్ రాపోలు సందీప్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు



# నిజామాబాద్‌లో జూన్21, 22 తేదీల్లో టియుసిఐ రాష్ట్ర మహాసభలు




**సత్తుపల్లి, నవభూమి, మే 31 :** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ ) రాష్ట్ర ప్రథమమహాసభ జూన్ 21, 22 తేదీలో నిజామాబాదు లో నిర్వహించనున్నట్లు టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య తెలిపారు. శనివారం నీలం రామచంద్రయ్య భవనంలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న అధ్యక్షత న జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జి రామయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూన్నాయన్నారు. పనికి తగ్గ వేతనం, సమాజంలో గౌరవం ఇస్తున్నాయన్నారు. మనదేశంలో కార్మికుల శ్రమకు గుర్తింపు లేదన్నారు. అడుగడుగునా అవమానాలే వారికి ఆభరణాలుగా మిగిలాయన్నారు . శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకపోగా కనీస వేతనాల ఊసు కూడా లేదన్నారు. ముఖ్యంగా గత 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు మరింత దిగజారాయన్నారు. బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సత్తుపల్లి సింగరేణిలో పనిచేస్తున్న ఓబి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలన్నారు. వారి పనికి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు లాభాలే తప్ప కార్మికుల భద్రత గురించి పట్టించుకోవటం లేదని విమర్శించారు. సింగరేణిలో దాదాపు 30000 మంది వివిధ రంగాల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా ఉన్నారన్నారు. ఈ కార్మికులకు ఐ పవర్ వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ గ్యాస్, ఉప్పు పప్పులు, మంచి నూనె వంటి నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెరుగుతుంటే కార్మికుల వేతనాలు మాత్రం పెరగటం లేదన్నారు. కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకోలేదన్నారు.ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నదన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నదన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రతను దూరం చేస్తున్నదన్నారు. కార్మికుల హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించివేస్తున్నదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తెచ్చి అమలు చేయాలని చూస్తున్నదన్నారు. కార్మికుల 8 గంటల పని విధానం రద్దుచేసి, 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తే కుట్రలకు తెరలేపిందన్నారు. కార్మికులతో వెట్టిచాకిరి చేయించే ప్రయత్నాలు కార్మికులు ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యదేచ్ఛగా అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత కేసిఆర్ ప్రభుత్వం, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటు ఇటుగా కేంద్ర ప్రభుత్వ వైఖరినే అవలంబిస్తున్నాయ న్నారు. కార్మికుల శ్రేయస్సును పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మికవర్గం పైనే ఉన్నదన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో, ముఖ్యంగా మన జిల్లాలో మున్సిపల్, గ్రామపంచాయతీ, కేజీబీవీ, మోడల్ స్కూల్, మిషన్ భగీరథ, భవన నిర్మాణ, ఆటో, మోటార్ వర్కర్స్, హమాలీ ఇతర రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం టి యు సి ఐ పోరాటాలు చేస్తుందన్నారు. వేతనాల పెంపు, ఉద్యోగ ఆరోగ్య భద్రత కోసం కార్మిక వర్గం రాజీలేని పోరాటాలకు నాయకత్వం వహిస్తుందన్నారు. సంఘటితంగా ముందుకు నలవాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో టి యు స జిల్లా ఉపాధ్యక్షులు సి వై పుల్లయ్య, డి శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, బి రామదాస్, జిల్లా కోశాధికారి శరత్, జిల్లా నాయకులు ఎస్కే లాల్ మియా, ములకలపల్లి లక్ష్మీనారాయణ ,కే పుల్లారావు, పెరబోయిన వెంకన్న, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలుపుదల చేయాలి

- సర్దుబాటు పేరుతో ప్రాథమిక పాఠశాలల మూసివేత సరియైనది కాదు
- బడిబాటను చిత్తశుద్ధితో నిర్వహించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీపీటీఎఫ్ డిమాండ్




**పాల్వంచ టౌన్ మే 31 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ విద్యాశాఖ, పాఠశాలల ప్రారంభానికి ముందే ఉపాధ్యాయులకు రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామనే నమ్మకం కలిగించడం ద్వారా బడిబాటలో విద్యార్థుల నమోదు పెంచాలని, ఒకవైపు చెపుతూనే మరొకవైపు విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసిన 1267/ఎస్ ఈ ఆర్–%×××% – 1/2024 ఉత్తర్వుల ప్రకారం పాఠశాలల పునఃప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయాలని, ఆశాస్త్రీయంగా నిబంధనలు రూపొందించడాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి పి టి ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని,ఉత్తర్వులు పాఠశాలల మూసివేతకు దారితీస్తున్నాయని, వెంటనే ఉత్తర్వులను నిలుపుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి పి టి ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు జి. హరిలాల్ నాయక్, జి బి. రాజువిద్యాశాఖను డిమాండ్ చేశారు.

ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రాథమిక పాఠశాలలో 10లోపు విద్యార్థులకు ఒకఉపాధ్యాయుడు 60 లోపు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 90లోపు విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండాలని నిబంధనలు పెట్టారని, ఇలాంటి అసంబద్ధమైన నిబంధన వల్ల తల్లిదండ్రులు ఏ నమ్మకంతో తమ పిల్లలను ప్రాథమిక పాఠశాలలో నమోదు చేస్తారో ప్రభుత్వమే ఆలోచించాలన్నారు. ఇట్లాంటి నిబంధనల వల్ల ప్రాథమిక పాఠశాలలు మూసివేతకు లోనవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నమోదైన విద్యార్థుల సంఖ్యతో పాఠశాలల ప్రారంభంలోపే సర్దుబాటు చేయడం వల్ల పాఠశాలలకు నష్టం జరుగుతుందన్నారు. బడిబాట అనంతరం జూన్ 30 వరకు పాఠశాలలో నమోదైన విద్యార్థుల సంఖ్య తో సర్దుబాటు చేసేలా ఉత్తర్వులు సరిచేయాలని, ప్రాథమిక పాఠశాలలో కనీసం 20 లోపు పిల్లలకు ఇద్దరు ఉపాధ్యాయులు, 40 లోపు పిల్లల వరకు ముగ్గురు ఉపాధ్యాయులు, 60 మంది పిల్లల వరకు నలుగురు ఉపాధ్యాయులు 60 మంది పైగా ఉన్న పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండేలా ఉత్తర్వులు సవరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు బాధ్యతగా బడిబాటను విజయవంతం చేసేలా టీపీటీఎఫ్ సహకరిస్తుందని, ప్రత్యేక్షంగా పాల్గొంటుందని వారు తెలిపారు

# పొగాకు ఉత్పత్తులకు బానిసలు కావద్దు

**టేకులపల్లి మే 31 నవభూమి ప్రతినిధి:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ ముత్యాలపాడు క్రాస్ రోడ్ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి కందుల దినేష్ మాట్లాడుతూ, పొగాకు కంపెనీలు వాటి ఉత్పత్తుల అమ్మకాల పెరుగుదలకు అందమైన రంగులతో కూడిన ప్యాకింగ్ లు తయారుచేసి, ప్రజల్ని ఆకర్షించే విధంగా మార్కెట్ లో అందుబాటులో ఉంచుతున్నాయని, ఈ అందమైన పొగాకు ఉత్పత్తుల ప్యాకింగ్ వెనక ఉన్న కంపెనీల ఉద్దేశాల్ని ప్రజలకి తెలపడానికి పొగాకు – మెరిసే ఉత్పత్తులు – చీకటి ఉద్దేశాలు అనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, పొగాకు వాడకానికి వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్య సిబ్బందిని ఉద్దేశించి అన్నారు. బీడీ, చుట్ట, సిగరెట్, అంబర్, గుట్కా, ఖైని, జర్దాపాన్ మొదలైన పొగాకు ఉత్పత్తులను ఏ విధంగా తీసుకున్నా ఊపిరితిత్తుల క్యాన్సర్, స్వర పేటిక క్యాన్సర్, నోటి క్యాన్సర్, ప్రేగుల క్యాన్సర్, కిడ్నీ గర్భసంచి క్యాన్సర్ వంటి రకరకాల క్యాన్సర్లతో పాటు బ్రెయిన్ స్ట్రోక్ ఎముకలు బలహీనమవడం, నోరు తెరుచుకోలేకపోవడం, నోటిలో మచ్చలు, పుండ్లు రక్త నాళికల్లో పూడికలు రావడం రక్తం చిక్కబడడం, రక్తనాళాలు కుంచించుకపోవడం తద్వారా గుండెపోటు, సంతానం కలగకపోవడం వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని



ఆయన అన్నారు. పొగాకు వాడుక రహిత భారత సమాజ స్థాపన కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, కౌసల్య సింగ్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు అమూల్య, ఇంద్రజ, హారిక, శైలజ, ధరణి, ఏఎన్ఎంలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పులిగుండాల ఒడిలో సేదతీరాల..!

- కనువిందు చేస్తున్న కనిగిరి అందాలు
- దట్టమైన అడవిలో కాంపెయినింగ్
- స్వేచ్ఛగా సంచరిస్తున్న వన్యప్రాణులు
- అరుదైన పక్షుల కిలకిలలు
- గుట్టలపై ట్రెక్కింగ్











**పెనుబల్లి, నవభూమి, మే 31:** ఆ ప్రాంతమంతా పచ్చదనం పరుచుకుంది... చుట్టూ పెద్ద పెద్ద వృక్షాలు... 126 జాతుల పక్షుల కిలాకీలా రాగాలు.... స్వేచ్ఛగా తీరుగాడుతున్న వన్య ప్రాణులు.... అబ్బురపరిచే దృశ్యాలు.... మనస్సుకు హత్తుకుపోయే ప్రదేశాలు.... ఈ కనిగిరి గుట్టలవద్ద గల పులిగుండాలసొంతం... దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 30 వేల హెక్టర్లలో పచ్చదనం పరుచుకున్న అడవులు ఈ కనకగిరి గుట్టలు. కాకతీయ రాజులు యుద్ధ సమయాలలో ఈ ప్రాంతంలోనే విడిది చేసినట్లుగా చరిత్ర చెబుతుంది. రెండు కొండల నడుమ ఓ గుండం ( ఓ పెద్ద గుంట )ఉంటుంది. పూర్వం రోజుల్లో ఈ గుండం లో ఓ పెద్దపులి పడి చనిపోయింది. అప్పటి నుండి ఈ ప్రాంతానికి పులిగుండాలు గా పేరు వచింది.ఈ ప్రాంతాన్నితెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దుకుంటుంది. కార్తీక మాసం రోజుల్లో వానభోజన కార్యక్రమం పేరుతో వేలాది మంది ఇక్కడకు వస్తుంటారు. వేసవిలో చాలామంది చల్లదనం కోసం వచ్చి సేదతీరుతుంటారు. ఈ ప్రాంత ప్రత్యేకతను గుర్తించిన అటవీ శాఖ ప్రకృతి ప్రేమికులకు అన్ని సౌకర్యలను కల్పిస్తుంది. ఇక్కడకు వచ్చే సందర్శకులకు విడిది చేసేందుకు అదునాత్తనంగ అడవిలో కాటేజీలను నిర్మిస్తుంది. భోజనం సౌకర్యం కూడా కల్పిస్తుంది. యువత రాత్రి సమయాలలో కాంపెయినింగ్ చేసుకుని ఎంజాయ్ చేసేందుకు ప్రత్యేక టెంటులను ఏర్పాటు చేశారు. ఇక్కడ రెండు రోజులపాటు సేదతీరేందుకు అన్నీ సౌకర్యలను అటవీ పర్యాటక శాఖ వారు సిద్ధం చేస్తున్నారు హైదరాబాద్, విజయవాడ వంటి సుదీర ప్రాంతాలనుండి వచ్చే ప్రకృతి ప్రేమికులు ముందుగా పులిగుండాలా వచ్చి ఇక్కడి అటవీ అందాలను ఆస్వాదించి ఇక్కడి కాటేజ్ లలో ఉండవచ్చు. తెలంగాణ అటవీ శాఖ వారు ఏర్పాటు చేసే ప్రత్యేక వాహనల లో అడవి అందాలు, జలపాతాలు, ఆకాశానంటే కొండలు గుట్టలు వెంట ప్రయాణించి చంద్రుగొండ మండలం లోని పల్లేరుబావి గుట్టలకు చేరుకోవచ్చు. ఇక్కడ ఎంతో మహిమలు గల వీరభద్ర స్వామి ఆలయం ఉంటుంది.ఈ ఆలయం సమీపంలో ఓ బావి వుంది. ఈ బావిలో నీరు ఎప్పుడు అలానే ఉంటాయి ఎంత ఎండాకాలం అయినా ఇంకిపోవు. ఈ నీటికి ఎంతోప్రత్యేకత వుంది. ఈ నీళ్లతో స్నానం చేస్తే రుగ్మాతలు దూరం అవుతాయని నమ్మకం. సమీపంలోని రైతులు శివరాత్రి పార్వదినాన్న ఈ బావిలో నీరు తీసుకెళ్లి తమ పంటపొలాల్లో, ఇండ్లల్లో చల్లుకుంటారు. ఇలా చేస్తే పంటలకు రోగాలు రావని, తమ ఇండ్ల లో కీడు తొలిగిపోతుందని నమ్మకం. ఇక్కడ నుండి ప్రకృతి సోయగాలను ఆస్వాదించిన అనంతరం భద్రాచలం రాములవార్ని దర్శించుకునే విధ్ధంగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. పులిగుండాలనుండి జూలూరు పాడు, చంద్రుగొండ వరకు టూరిజం ఆధ్వర్యంలో రోడ్ పనులను చేస్తున్నారు. ఈ ప్రాతం లో దేశం లో ఎక్కడ లేని పక్షి జాతులను, జింకలు, నెమళ్ళు, అడవికోళ్లు, అడవి పందులు, తోడేళ్లు, వంటి జంతువులను చూస్తూ ఈ టూర్ ను ఎంజాయ్ చేయవచ్చు. ఇక్కడ పాలపిట్ట టవర్ ఎక్కి సుదీరమ్ లో వున్న అడవి అందాలను సైతం స్పష్టంగా చూసి ఆనందించవచ్చు. ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు ఇక నుండి మనం ఉటీకో, కాస్మీర్ కో పొనక్కరలేదు. పులిగుండాలా వస్తే తనివి తీరా అడవి అందాలను ప్రకృతి సోయగాలను చూడవచ్చు. తెలంగాణ అటవీ పర్యాటక రంగాన్ని అభివృద్ధి కోసం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా దయానంద్ రాగమయి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్జముల్లా ఖాన్, సి సి ఎఫ్. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్,డి ఎఫ్ ఓ మంజుల, రేంజ్ అధికారి ఉమా లు నిరంతరం కృషి చేస్తున్నారు. పులిచర్ల నాగప్రసాద్, రిపోర్టర్, పెనుబల్లి. 9866804706.

# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి



**గార్ల, నవభూమి,మే 31:** ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని గార్ల తహశీల్దార్ శారద, ఎంపిడిఓ మంగమ్మ, ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజ్ కుమార్ జాదవ్ సిబ్బందికి సూచించారు. ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శనివారం జరిగిన ఆరోగ్య కేంద్రం అభివృద్ధిపై జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని రోగాలు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎల్లవేళలా సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యుడు శివకుమార్ రెవెన్యూ అసిస్టెంట్ శ్రీరామ్ నాయక్, కుమార్, శ్రీహరి, విజయలక్ష్మి, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, అనిత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

# ఏదులాపురం సొసైటీ చైర్మన్‌పై డీసీవోకు ఫిర్యాదు

## రైతులను మోసగించిన చైర్మన్ జర్పుల లక్ష్మణ్‌పై చర్యలు తీసుకోవాలి



**ఖమ్మం రూరల్, నవభూమి, మే 31:** రైతులను మోసం చేసి అక్రమంగా లోన్లు తీసుకుని వాటిని తిరిగి చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడుతున్న ఏదులాపురం సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్ నాయక్ పై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు శనివారం డీసీవో గంగాధర్, డీసీసీబీ సీఈవో వెంకట అధిత్య, రూరల్ సీఐ ముష్కరాజులకు ఫిర్యాదు చేశారు. రూరల్ మండలం ఏదులాపురం సహకార సంఘ పరిధిలోని గుండాలతండాకు చెందిన భూక్యా వీరన్న కు 1.10లక్షలు, తేజావత్ బాలుకు రూ. 70వేలు, గుగులోత్ నరేష్‌కు రూ.1.40లక్షల ను మాయ మాటలు చెప్పి మీకు రుణమాఫీ చేసే బాధ్యత నాది అని లోన్లు ఇప్పించి వారి వద్ద ఒక్కొక్కరి నుంచి సగానికి పైగా డబ్బులు తీసుకున్నాడని రైతులు ఆరోపించారు. మాకు రుణమాఫీ రాకపోవడంతో సదురు చైర్మన్ లక్ష్మన్‌ను అడిగితే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని, మేము తీసుకోని డబ్బులను మేమెందుకు చెల్లించాలని రైతులు అవేధనతో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇంకా ఇవే కాకుండా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఇచ్చిన రుణాలపై విచారణ చేయాలని తనగంపాడు మాజీ సర్పంచ్ కేతినేని వేణు అధికారులను కోరారు. గిరిజన రైతులను మోసం చేసిన చైర్మన్‌పై అనర్హత వేటు వేయాలని ఆయన డిమాండ్ చేశారు

# మంత్రి తుమ్మలను కలిసిన తహసిల్దార్ భగవాన్ రెడ్డి

**దమ్మపేట మే 31 నవభూమి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



నాగేశ్వర రావును శనివారం గండుగులపల్లి ఆయన నివాసంలో దమ్మపేట నూతన తహసీల్దార్ భగవాన్ రెడ్డి మర్యాదపూర్వకం గా కలిసిన పూల మొక్క అందజేశారు

# రైతులకు అండగా చేతన ఫౌండేషన్

■ రైతులకు పంపు సెట్లు అందజేసిన వెనిగళ్ళ వెంకటేశ్వరరావు




**బయ్యారం మే 31 నవభూమి ప్రతినిధి:** దేశానికి వెన్నుముక రైతులు, అలాంటి చిన్న, సన్నకారు రైతులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ సేవలను అందించి తమ దయా గుణాన్ని చాటుకున్నారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ములకనూరు గ్రామంలో వ్యవసాయం చేస్తున్న చిన్న సన్నకారు రైతులకి వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేయటం భారంగా మారింది. అలాంటి రైతులని గుర్తించి చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి వ్యవసాయానికి సంబంధించిన పంపు సెట్లు, చార్జింగ్ పంపులు చేతన ఫౌండేషన్ సభ్యులు వెనిగళ్ళ వెంకటేశ్వరరావు రైతులకి అందజేశారు. ఈ







సందర్భంగా వెనిగళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న బాగుంటేనే దేశం మొత్తం బాగుంటుందని అన్నారు. రైతు కుటుంబానికి చెందిన మా వెనిగళ్ళ కుటుంబానికి రైతులంటే ఎనలేని అభిమానం ఉందని, బీద రైతులకు ఎలాంటి అవసరం ఉన్నా తమ చేతనైన సహాయం చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే చేతనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు సహాయం చేయడం జరిగిందన్నారు

## ధూమపానం మనిషి ప్రాణాలను దూరం చేస్తుంది




**జూలురుపాడు, మే 31 (నవభూమి ప్రతినిధి)-** ధూమపానం మనిషి ప్రాణాలను హరిస్తుంది. అనేక రకాల రుగ్మతలు క్యాన్సర్, ఊపిరితిత్తుల జబ్బులకు కారణమవుతుందని, అయుః ప్రమాణాలను పెంచుకోవటానికి పొగాకు, అనుబంధ ఉత్పత్తుల వినియోగాన్ని నిషేధించాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో అవగాహనా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వినియోగం వలన ఏటా లక్షలాది మంది ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. అనారోగ్యబారిన ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి పొగాకు వాడకానికి స్వస్తి పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోసి హెచ్ ఓ రామకృష్ణ, వైద్య సిబ్బంది రత్న కుమార్, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు

## పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత




**కొత్తగూడెం మే 31 నవభూమి ప్రతినిధి:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ పోలీసు వారి చేత మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ పొగాకు వాడడంతో రోగాల బారిన పడుతున్నారని, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. యువత పొగాకు ఉత్పత్తులు వినియోగించకుండా చూడాలని ఈ విషయంలో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలని అన్నారు. పొగాకు, సిగరెట్, ఆల్కహాల్ వినియోగం వలన గుండె జబ్బులు, నోటి క్యాన్సర్, లంగ్ క్యాన్సర్ వస్తుందని మరియు మనిషి బలహీన పడిపోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, పీ.పీ పీవీడీ లక్ష్మి, స్పెషల్ పి. పి. వి. నాగిరెడ్డి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు, ఏ.వో జె. కిరణ్ కుమార్, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు

# మాధారం డోలమైట్ మైన్స్‌లో పాపినేని సేవలు మరువలేనివి

- ■ ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం
- ■ భారీగా పాల్గొన్న బంధు మిత్రులు, మైన్స్ అధికారులు, ఉద్యోగులు
- ■ సందేశం ఇచ్చిన ఎన్ఎండిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాగం వెంకటేశ్వర్లు

**కారేపల్లి మే 31 నవభూమి ప్రతినిధి:** తన కష్టాన్ని నమ్ముకుని మంచి ఉన్నతంగా జీవిస్తున్న పాపినేని నాగేశ్వరరావు జీవితం పలువురికి ఆదర్శ ప్రాయమని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు అనుబంధంగా ఉన్న మాధారం డోలమైట్ మైన్స్ లో గత 35 సంవత్సరాలుగా పాపినేని నాగేశ్వరరావు సేవలు మరువలేనివి పలువురు వక్తలు కొనియాడారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం మాధారం గ్రామానికి చెందిన పాపినేని సీతయ్య - రాధమ్మ ల రెండో కుమారుడు పాపినేని నాగేశ్వరరావు తమ స్వగ్రామం లోని డోలమైట్ మైన్స్ లో ఉద్యోగ బాధ్యతలు ఎంతో విజయవంతంగా నిర్వహించి శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా మైన్స్ అధికారులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మైన్స్ జనరల్ మేనేజర్ బివిఎన్ రాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపినేని నాగేశ్వరరావు ఎంతో క్రమశిక్షణతో తన విధులను నిర్వర్తించి పలువురు ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా దీవించారు. నాగేశ్వరరావు బంధువు, భారత ప్రభుత్వ రంగ సంస్థ ఎన్ ఎం డి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాగం వెంకటేశ్వర్లు ఎంతో పని ఒత్తిడి ఉన్నప్పటికీ ఈ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుండి వచ్చి తన అమూల్యమైన సందేశం ఇచ్చారు. తనకు బంధువే కాకుండా మంచి మిత్రుడని, కష్టపడి పైకి వచ్చిన తీరును, తన పిల్లలను ప్రయోజికులను చేసిన విధానం నాగేశ్వరరావు లో ఉన్న గొప్పతనం అని కొనియాడారు. ఎవరినీ నొప్పించకుండా, ప్రతి ఒక్కరినీ మెప్పిస్తూ కలుపుకుని పోయే మంచి మనసు నాగేశ్వరరావు లో ఉందని, అందువల్లనే ఇంత పెద్ద ఎత్తున బందు మిత్రులు ఈ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారని అన్నారు. ఈ







సందర్భంగా నాగేశ్వరరావు - సుగుణ దంపతులను కంపెనీ అధికారులతో పాటు గ్రామస్తులు, బంధువులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ సురేష్, మైన్స్ మేనేజర్ తిరుపతిరెడ్డి, మెకానికల్ మేనేజర్ హరిబాబు, ప్రవీణ్ కుమార్, చిట్టిరాజు, నాగేశ్వరరావు అన్నదమ్ములు పాపినేని వెంకటేశ్వర్లు, పాపినేని రామారావు, కుమారులు ప్రతాప్, అనిల్, మామ మంకెన నారాయణ, బంధువులు బాగం నాగేశ్వరరావు, బాగం వెంకటప్పారావు, కోటి సత్యనారాయణ, వడ్డె నర్సయ్య, వడ్డె వెంకన్న, తోటకూరి శ్రీను, చెరుకూరి వెంకటరత్నం, మంకెన సైదయ్య, మంకెన శ్రీను, సీనియర్ జర్నలిస్ట్, ముకుందాపురం విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ తుమ్మలపల్లి ప్రసాద్, ప్రిన్సిపాల్ తుమ్మలపల్లి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగతంగా బీజేపీని మరింత బలోపేతం చేయాలి: నిమ్మ అంజిరెడ్డి

**ఇబ్రహీంపట్నం, మే 31 (నవభూమి ప్రతినిధి):** సంస్థాగతంగా బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి పేర్కొన్నారు. శనివారం కందుకూరు మండలం అన్నోజిగూడ గూడ గ్రామంలో బీజేపీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించి పూర్తిస్థాయి కమిటీనీ ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్, మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమి రెడ్డి హాజరయ్యారు. అన్నోజిగూడ గూడ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కాకి గౌతమ్ ముదిరాజ్, ప్రధాన కార్యాదర్శిగా అంకర్ల కృష్ణ , ఉపాధ్యక్షుడు మారమోని రాజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉచిత కరాటే శిక్షకుడు పిచ్చయ్య అభినందనీయుడు: పట్టణ సిఐ కిరణ్ కుమార్



**సత్తుపల్లి, నవభూమి, మే 31 :** వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్న పిచ్చయ్య అభినందనీయుడని పట్టణ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెల్లబోయిన కిరణ్ కుమార్ అన్నారు. లైన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ ను స్థాపించిన పిచ్చయ్య గత 20 సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులకు కరాటేలో ఉచితంగా శిక్ష అందించారన్నారు. కరాటే నేషనల్ రేపరీ పిచ్చయ్య దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారున్నారు. నెల రోజులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉచిత వేసవి కరాటే శిక్షణ జరిగింది. శనివారం శిక్షణ ముగింపు సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలకు కరాటే బెల్టులు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఐ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనేక రంగాలు వ్యాపార దృక్పథంతో పనిచేస్తున్నప్పటికీ పిచ్చయ్య వేసవిలో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు బానిస కాకుండా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంద న్నారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమయపాలన, క్రమశిక్షణ, అంకితభావం గల పిచ్చయ్య ఈ ప్రాంతంలో కరాటే లో ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయ మన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు దేశ విదేశాలలో ప్రతిభ కనబరిచి సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలు పెంచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు పిచ్చియను ఘనంగా సత్కరించారు

## పెద్ద బాబును పరామర్శించిన మంత్రి పొంగులేటి

**కొత్తగూడెం మే 31 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీ జిల్లా కాంగ్రెస్ నాయకులు పెదబాబు మాతృమూర్తి (ముల్పురి లక్ష్మీ మనోహరం) ఇటీవల మృతి చెందారు. ఆమె కుమారుడు పెద్ద బాబును రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, తూము చౌదరి, కోనేరు సత్యనారాయణ (చిన్ని), సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, డిసిసి జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి గౌస్ పాషా, ఇలాసాగరపు శేఖర్, నరసింహరావు, మాచర్ల శీను, దయ్యాల సమ్మయ్య, వజ్జా చందు, వర్ష నరసింహారావు, ఉబ్బల రాజు, అంతడపుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





## అధికారుల బంగ్లాలు ప్రారభించిన సింగరేణి సిఎండి బలరామ్





**కొత్తగూడెం మే 31 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం కార్పొరేట్ బంగ్లాస్ లో జీఎం స్థాయి అధికారుల కోసం నూతనంగా నిర్మించిన 14 ఎంఏ టైప్ నివాస గృహ సముదాయం శనివారం సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ బలరామ్, మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన 14 ఎంఏ టైప్ నివాస సముదాయాలను ప్రారంభించుకోవటం చాలా సంతోషం అని, ఇదే విధంగా కార్పొరేట్ పరిధిలోని రైటర్, బర్మా క్యాంప్ 57 ఎంఏ అపార్ట్మెంట్ టైప్, 96 ఎంసి టైప్, 42 ఎండి అపార్ట్మెంట్ టైప్ క్వార్టర్లు నిర్మాణ దశలో ఉన్నాయని, వాటిని కూడా త్వరలో ప్రారంభించుకుంటామన్నారు. పర్యావరణ పరిరక్షణలో బంగ్లాస్ ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిపి), పా కే.వెంకటేశ్వర్లు కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.వెంకటా చారి, తదితరులు పాల్గొన్నారు

## కిన్నెరసానిలో ఆదివాసి శిక్షణా కార్యక్రమం

■ పొంగులేటి, మహేష్ కుమార్ గౌడ్, మల్లు భట్టి విక్రమార్కలను సన్మానించిన ఎడవల్లి క్రిష్ణ







**పాల్వంచ టౌన్ మే 31 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని లో తెలంగాణ ఆదివాసి కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న బునియాది కార్యకర్త సమ్మేళన్ కార్యక్రమాన్ని శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాం రెడ్డి, పి బలరాం నాయక్ లతోపాటు రాష్ట్ర నాయకులు ఎడవల్లి క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిన్నెరసాని గురుకుల పాఠశాలలో జరిపిన పారిశుద్ధ్య కార్యక్రమంలో, కిన్నెరసాని క్రీడా మైదానంలో జరిపిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆదివాసీల శిక్షణ కార్యక్రమాల్లో ప్రముఖులతో పాటు ఎడవల్లి క్రిష్ణ పాల్గొన్నారు. మల్లు భట్టి విక్రమార్క ని మంత్రి పొంగులేటిని, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను సన్మానించిన ఎడవల్లి క్రిష్ణ. పాల్వంచ పర్యటనకు వచ్చిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను శాలువా బొకేలతో ఎడవల్లి క్రిష్ణ తో పాటు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఐ ఎన్ టి యు సి నాయకులు ఎం ఏ జలీల్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, చింతా నాగరాజు,సోషల్ మీడియా కో–కోఆర్డినేటర్ షేక్ షఫీ, హెచ్ మధు, రాంబాబు, పాల్వంచ పట్టణ వైస్ ప్రెసిడెంట్ భార్గవ్,రాములు నాయక్, మజీద్, బీసీ సెల్ కట్టా సోమయ్య, ఇమనియల్, మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ, మండల ప్రజా పరిషత్తుల్లో సూపరింటెండెంట్‌లకు
## గెజిటెడ్ హెూదాకోసం ఉప ముఖ్యమంత్రి భట్టికి విజ్ఞప్తి

**కొత్తగూడెం మే 31 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ లోని జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్లలో పని చేస్తోన్న సూపరింటెండెంట్ లకు గెజిటెడ్ హెూదా కల్పించేటువంటి ఫైల్ ఫైనాన్స్ శాఖ పరిధిలో ఉన్నదని, దాన్ని వెంటనే క్లియర్ చేయాలని ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కని పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం కోరింది. కొత్తగూడెంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లవరపు రాజేష్ ఈ మేరకు వినతి పత్రం అందించారు. వివిధ ఇతర శాఖల్లో ఇప్పటికే సూపరింటెండెంట్ స్థాయి గెజిటెడ్ హెూదాగా కొనసాగుతోందని వినతిలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 2018 నుంచే.. ఎం పీ పీ, జెడ్పీపీల్లో సూపరింటెండెంట్ లు గెజిటెడ్ హెూదాలో ఉన్నారని గుర్తు చేశారు. సూపరింటెండెంట్ లకు గెజిటెడ్ హెూదా ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడదని వివరించారు. కార్యక్రమంలో సంఘం స్టేట్ కౌన్సిలర్ వెల్ది ప్రసాద్, సూపరింటెండెంట్




అరుణ, శ్రావణి కృష్ణ, వీ వీ వీ ప్రసాద్, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాకు 2 ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

### రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన తెల్లం వెంకటరావు



**భద్రాచలం మే 31 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రేషనల్ స్కూల్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి విద్యాశాఖ నాలుగు వేల కోట్ల రూపాయలు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం. అశ్వరావుపేట నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలు నిర్మించనున్నారు. ఒక్కొక్క నియోజకవర్గంలో 200 కోట్లు వెచ్చించనున్నారు. భద్రాచలం నియోజకవర్గం గుర్తించి గిరిజన ప్రాంత ప్రజలు చదువుకొని ఉన్నతస్థాయి ఎదగాలని ముందస్తు ఆలోచనతో విద్యాశాఖ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. భద్రాచల నియోజకవర్గ ప్రజల తరఫున. స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు కృతజ్ఞతలు తెలిపారు

# కొమ్మూరి కుటుంబాన్ని పరామర్శించిన కొండబాల



**ఎర్రపాలెం, నవభూమి,మే 31:** మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాలరావు, కొమ్మూరి శ్రీనివాసరావుల మాతృమూర్తి కామ్రేడ్ కొమ్మురు కృష్ణ సతీమణి సుశీలమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు శనివారం సుశీలమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో బోర్ర నరసింహారావు,బత్తుల పుల్లారావు, దుద్దుకూరు లింగయ్య,కొల్లుశ్రీనివాసరావు ,గ్యార కొండలరావు,మాజీ వైస్ ఎంపీపీ నాగిరెడ్డి వెంకయ్య,ఓంకార్,కొల్లు వెంకటే శ్వరరావు,బుర్రినాగేశ్వరరావు,రహంతుల్లా తదితరులుపాల్గొన్నారు

# వలస సంబంధమైన భారతదేశం పుస్తక ఆవిష్కరణ

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 31 మే –** ఔ పని వేషక వలస సంబంధమైన భారతదేశం పుస్తకాన్ని అధికారి డా. ఏ. శరత్ ఆవిష్కరించారు %-% విద్యా, మానసిక ఆరోగ్య సేవలలో విశేష గౌరవం పొందిన డా. ఎన్. వెంకటేశ్వర్లు హైదరాబాద్, హయత్‌నగర్, శనివారం: చరిత్ర అధ్యాపకులు మరియు సీనియర్ సైకాలజిస్ట్ అయిన డా. ఎన్. వెంకటేశ్వర్లు రచించిన తాజా గ్రంథం " కౌ పని వేశ్యక వలస సంబంధమైన భారతదేశం ప్రతిఘటించండి ఎదిరించండి అని ప్రముఖ అంతర్జాతీయ ప్రచురణ సంస్థ రెడ్ షైన్ ప్రచురణ ద్వారా ప్రచురించబడింది. ఈ సంస్థకు భారత్, యూకే, స్వీడన్ దేశాల్లో కార్యాలయాలు ఉన్నాయి. ఈ పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డా. ఏ. శరత్, ఐఏఎస్ గారు శనివారం హయత్‌నగర్లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ గ్రంథం బ్రిటిష్ కాలంలో భారతదేశ చరిత్రను సమగ్రంగా పరిశీలిస్తుంది. ముఖ్యంగా ప్రతిఘటనలు, సంస్కరణలు, తిరుగుబాట్లు వంటి అంశాలపై దృష్టి సారించి దేశ స్వాతంత్ర్య ప్రయాణాన్ని వివరంగా తెలియజేస్తుంది. ఈ సందర్భంగా డా. ఏ. శరత్, ఐఏఎస్ గారు డా. వెంకటేశ్వర్లు చరిత్ర, విద్య, మానసిక ఆరోగ్య రంగాల్లో చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. సాంత్ సేవాలాల్ సిద్ధాంతంతో ఆదివాసీ ప్రాంతాల సులభంగా రాయాలని ఆయన సూచించారు.

# కొత్త సూరారం అభయాంజనేయ స్వామి దేవాలయంలో

# వైభవంగా శిఖర యంత్ర ప్రతిష్ఠామహోత్సవం







**పాల్వంచ టౌన్ మే 31 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం పరిధిలోని కొత్త సూరారం గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా జీవద్వజ, శికర యంత్ర ప్రతిష్టా మహోత్సవ పూజలను నిర్వహించారు. ప్రముఖ పూజారి కందాల సింహాద్రి ఆనంద్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఈ నెల 29న పూజలు ప్రారంభించి చివరి రోజు శనివారం హోమములు, రత్నాన్యాసం, బీజాన్యాసము, యంత్రాన్యాసములు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారాముల శాంతి కళ్యాణం జరిపించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు.

**సుమారు 5000 మందికి అన్నదానం**

ఈ సందర్భంగా సుమారు 5000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు కొత్వాల ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాల నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ భూక్య శంకర్, సొసైటీ డైరెక్టర్ భూక్య కిషన్, బానోత్ బీమా, గుగులోత్ రాందాస్, వాంకుడోత్ దేవా, మాలోత్ విజయ, భూక్య రవీందర్, కారం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై. వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం





**ఎర్రుపాలెం,నవభూమి,మే 31:** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని ఎస్టీ కాలనీలో శనివారం శ్రీ మారెమ్మ తల్లి శ్రీ సంతు సేవాలాల్ స్వామి వార్ల ఆలయ ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్య క్రమమును తండావాసులు ఘనంగా నిర్వహించారు.అర్చకులుఉప్పల విజయ దేవశర్మ,ధనుంజయ శర్మ,సిహెచ్ దశరధి శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ,అగ్ని మధనం,షోడశ పూజలు,నీరాజ మంత్ర పుష్పములు ,ప్రత్యేక పూజలు,నిత్య హోమములు గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహించారు.శనివారం ఉదయం గోపూజ,నిత్యహోమం,ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ దాత తుళ్లూరు కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని వారి చేతుల మీదుగా ఆలయ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణరాష్ట్ర విత్తనా భివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు,రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు బొగ్గులగోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో బి సురేందర్, జమలాపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ దంపతులు,గ్రామస్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. జమలా పురంగ్రామానికి చెందిన ఖమ్మం కెఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరుకోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతుల వితరణతో ఆలయ నిర్మాణం చేశారు. జమలాపురం గ్రామానికి చెందిన మూల్పూరి శ్రీనివాస రావు కుటుంబసభ్యులు శ్రీ మారెమ్మ తల్లి, శ్రీ సంత్ సేవాలాల్ విగ్రహాలను వితరణ చేశారు. దాతలుకోటేశ్వరరావు దంపతులు, మూల్పూరి శ్రీనివాసరావుకుటుంబ సభ్య లు,జమలాపురం గ్రామస్తుల సహకారంతో ఆలయ నిర్మాణంచేసినట్లు తండా పెద్దలు తెలిపారు.ఈకార్యక్రమంలోతండానాయకుడు భుక్యా బాలాజీ, గుగులోతు బాలు, బుక్య ఎంకన్న,వెంకటేష్,రూపవత్ శివ కుమార్, మూడు బాలాజీ,రవికుమార్, బాణావత్ బలరాం,బాణావత్ శ్రీను,గోపి, కుమారస్వామి తదితర తండా పెద్దలు, యువతీ, యువకులు పాల్గొన్నారు

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ప్రదర్శన, ధర్నా





**గార్ల, నవభూమి,మే 31:** రైతాంగ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన రైతులు గార్ల లో ప్రదర్శన, తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి జి. సక్రు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమీసంహారక మందులు అందించేందుకు అందుబాటులో ఉంచాలని, ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచిత విత్తనాలు అందించాలని, కన్నాయిగూడెం రైతులకు భూమి పట్టాలు మంజూరు చేయాలని, పాత రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని, మట్టి పరీక్షలు నిర్వహించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాన్య, మల్లేష్, గణేష్, బాబు రావు, మాధవరావు, వెంకటేశ్వర్లు, రాధా, భారతి, లక్ష్మి, సుధాకర్, యాకయ్య, కొండల్ రావు, రైతులు పాల్గొన్నారు

## వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



**ఎర్రుపాలెం, నవభూమి, మే31 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామివారు, అమ్మవార్లు ముత్యాల కవచ అలంకారరూపంతోభక్తులకుదర్శనమిచ్చా రు.ప్రధానఅర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు స్వామి వారికి అమ్మవార్లకు నిత్యకళ్యాణంలో భాగంగా ప్రధానఅర్చకులు ఉప్పల శ్రీని వాస శర్మ ఆధ్వర్యంలోనిత్యకల్యాణము అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించు కున్నారు.మహిళ భక్తులు పొంగళ్ళు చేసి స్వామి వారికి నివేదన సమర్పించారు. నూతన వాహనదారులు తమ వాహనా లకుస్వామివారిసన్నిధిలోవాహనపూజలు నిర్వహించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, సూపర్నెంటెడ్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య,జూనియర్ అసి స్టెంట్ కృష్ణప్రసాద్, వేదపండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,అర్చకులు రాజీవ్ శర్మ,వెంకటరమణ,మురళీ మోహ న్ శర్మ,రామకృష్ణ శాస్త్రి,రఘురామకృష్ణ శాస్త్రి,ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## చిన్న నాటి నుండే పిల్లలకు నైతిక విలువలు నేర్పాలి: ముఫ్తీ యాకుబ్



**కొత్తగూడెం మే 31 నవభూమి ప్రతినిధి:** తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే అత్యుత్తమ ఆస్తి చక్కని చదువు సంస్కారాలే అని మౌలానా ముఫ్తీ యాకుబ్ అన్నారు. రామవరం జామా మసీదు లో నెల రోజుల పాటు జరిగిన వేసవి శిక్షణా తరగతుల చివరి రోజు ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచే మంచి మానవతా విలువలు, పెద్దల పట్ల గౌరవం కలిగి జీవించే లా శిక్షణ ఇవ్వాలి అని ఇస్లాం బోధిస్తుంది అని, ప్రాపంచిక విద్యతో పాటు ధార్మిక విద్య కూడా నేర్పాలి అని అన్నారు. మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ నిజమైన జ్ఞానం మనిషిని మంచి మనిషిగా సత్ సమాజ నిర్మాణానికి అవసరమైన ఉత్తమ భావి పౌరులుగా తీర్చిదిద్దుతుంది అని మసీదు కమిటీ వారు పిల్లల వేసవి సెలవులు సద్వినియోగం చేసుకునేలా ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మసీదు అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, శిక్షణ శిబిరం పరీవేక్షకుడు మౌలానా ఇస్మాయిల్ సాబ్ మాట్లాడుతూ రామవరం ప్రజల సహాయసహకారాలతో ఈ నెల రోజుల శిక్షణ శిబిరం నిర్వహించామని, పిల్లలో క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండేలా శిక్షణ ఇవ్వడం లో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పిల్లలు వారి తల్లిదండ్రులు, మౌలానా రఫీ, అహ్మద్ సాబ్, జమాతే ఇస్లామి హింద్ రామవరం శాఖా అధ్యక్షుడు మాజీద్ రబ్బానీ, సీనియర్ నాయకులు గౌస్ బాయ్, జానీ, రసూల్, హాజీ షోఖత్, ముజాహిద్, కరీం, అఫ్జల్, అస్లం, జావీద్, నజీర్, ఫయాజ్ మాస్తాన్. తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలను పరి రక్షించుకుందాం

- విద్యా హక్కు చట్టం ద్వారా నాణ్యమైన విద్యను పొందుదాం
- విద్యార్థుల నమోదు ప్రచార జాతాను విజయవంతం చేయండి
- తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి



**జూలురుపాడు, మే 31(నవభూమి ప్రతినిధి)-** మన పిల్లలను మన ఊరి బడిలో చేర్పిద్దాం, నాణ్యమైన విద్యను పొందుదాం,ఫీజుల భారాన్ని తగ్గించుకుందామని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని,విద్యార్థులను విరివిగా నమోదు చేయాలని రాష్ట్ర వ్యాపితంగా ప్రచార జాత కార్యక్రమం నిర్వహిస్తున్నారు.దానిలో బాగంగా శనివారం మండల కేంద్రానికి చేరుకున్న జాతకు స్థానిక మండల ఐక్య ఉపాధ్యాయ సంఘం బాధ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చావా రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విద్యా వ్యాపారం విచ్చలవిడిగా సాగుతున్నది. పిల్లల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను ప్రవేటు విద్యా సంస్థలు సొమ్ము చేసుకుంటున్నారు. చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మంది పేద విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు. సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అంతరాల కారణంగా పాఠశాలల ఎంపిక స్టేటస్ సింబల్ గా మారింది. సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ప్రజల బలహీనతను ఆసరాగా చేసుకుని గత ప్రభుత్వం కొన్ని వందల గురుకులాలు పెట్టి కొందరు విద్యార్థులకు మాత్రమే ఖరీదైన విద్యను అందిస్తూ అదే గొప్పన్నట్లుగా ప్రచారం చేసుకున్నారు. ఊరి బడిని గాలికొదిలేసి ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ,కెజి తరగతులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వనతులు కల్పించకుండా, తగినంత మంది ఉపాధ్యాయులను సకాలంలో నియమించకుండా, ఉన్న ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించే యంత్రాంగాన్ని నియమించకుండా నిర్లక్ష్యం చేయడం కారణంగా ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు.వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి. ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం. గత పదేళ్ళుగా ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రారంభించబడిందని సంతోషం వ్యక్తం చేశారు.మన ఊరు – మనబడి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతుల కల్పనకు కృషి జరుగుతోందని అభినందించారు. విద్యా హక్కు చట్టం కారణంగా మధ్యాహ్న భోజనం,ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా అందజేయబడుతున్నాయి. ఇటీవల పదివేలకు పైగా నూతన ఉపాధ్యాయులను నియమించడంతో ఉపాధ్యాయుల కొరత కొంత తీరిందని తెలిపారు. విశాలమైన తరగతి గదులు,ఆటస్థలాలు,ఏఐ ఆధారిత బోధన,డిజిటల్ తరగతి గదులు,లైబ్రరీ, లేబరేటరీలతోపాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు.ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించ బడుతుందని విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి,వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దు కుంటున్నాయి. మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక బాధ్యత కలిగిన ఉపాధ్యాయ సంఘంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బడుల బాగుకోసం, పిల్లలందరికీ అంతరాలు లేని నాణ్యమైన విద్యను అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రక్రియను ఒక క్యాంపైన్గా వేసవి సెలవుల్లో మే 25 నుండి జూన్ 5 వరకు స్వచ్ఛందంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఉపాధ్యాయు లందరినీ ఈ క్యాంపైన్ లో భాగస్వాములు కావాలని కోరుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ బడుల్లో తరగతికొక ఉపాధ్యాయుడు, నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ ఇచ్చేలా ప్రభుత్వాన్ని ఒప్పిద్దాం. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు వీరస్వామి, నాగ జ్యోతి, గురుమూర్తి, యస్.వి, తదితరులు పాల్గొన్నారు.

# మ్యూజియం అభివృద్ధికి మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ (మోట)

- ఢిల్లీ వారు కోటి రూపాయలు నజరానా






**భద్రాచలం మే 31 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను అభివృద్ధికి మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ (మోట) న్యూఢిల్లీ వారు కోటి రూపాయలు నజరానా ప్రకటించిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు తన ఛాంబర్ లో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు మరియు అభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ కు ఐటీడీఏ యూనిట్ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు నేటితరం గిరిజన యువతి యువకులు తెలుసుకొని సాంప్రదాయాలను కొనసాగించుకునే విధంగా ఈ మ్యూజియంను పర్యాటకులకు కనువిందు కలిగేలా రూపొందించి గత నెల ఏడవ తారీఖు నాడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మరియు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని, ఆ రోజు నుండి ఈరోజు వరకు సందర్శకులు తండోపతండాలుగా వచ్చి గిరిజన మ్యూజియం సందర్శించి ఆదివాసి వంటకాలను చవిచూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మరియు సీతక్క మ్యూజియంను సందర్శించి పాత తరం కళాఖండాలను చూసి అన్ని ఐటీడీఏలలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలియజేయడం జరిగిందని అన్నారు. శుక్రవారం నాడు హైదరాబాదులోని తాజ్ బంజారాలో మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూ ఢిల్లీ వారు ఏర్పాటుచేసిన కాన్ఫరెన్స్లో తనకు ఆహ్వానం పలికినందున ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాట్లు చేసిన పాత తరం ఆదివాసి గిరిజనుల కళాఖండాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందని అన్నారు. అనంతరం తెలంగాణ పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ ట్రైబల్ మ్యూజియంలో పొందుపరిచిన కళాఖండాలను కాన్ఫరెన్స్లో వివరించి మ్యూజియం ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ను అభినందించి ఘనంగా సన్మానించారు. మ్యూజియం అభివృద్ధి కొరకు కోటి రూపాయల నజరానా ప్రకటించిన మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూఢిల్లీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల నరేష్



**అన్నపురెడ్డిపల్లి మే 31నవభూమి:** మండల పరిధిలోని తొట్టిపంపు గ్రామంలో బల పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు వేముల నరేష్ బాబు భక్తులతో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున దైవ కార్యక్రమం ఏర్పాటు చేసుకొని గ్రామంలో గల ఆడబిడ్డలు ప్రజలు ఎంతో కలసి కట్టుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాల సంతోషంగా వుందని అన్నారు. వేముల నరేష్ బాబు ఆలయానికి రావడంతో గ్రామస్థులు శాలువాతో సన్మానించారు. అనంతరం శివాలయ పునర్నిర్మాణ వ్యవస్థ ధర్మకర్త మరగాని శ్రీనివాసరావు తో కలసి అన్నదాన కార్యక్రమం పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

**ఖమ్మం క్రైం, నవభూమి, మే 31:** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డు అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలందించారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన వారు**

ఏ.రామకృష్ణ రెడ్డి, ఏఎస్ఐ, మధిర రూరల్ పీఎస్

డి. గోపాల్ రావు, ఏఎస్ఐ, ఎర్రుపాలెం పిఎస్.

జె. రమేష్ ఏఆర్ఎస్ఐ

కె. వేంకటేశ్వర్లు (హోంగార్డు)

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ% ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు, హోంగార్డు ఉపాధ్యక్షులు ఇ వెంకటేశ్వర్లు , ట్రెజరర్ నీరజ, జాయింట్ సెక్రెటరీ డి రామకృష్ణ, సిహెచ్ నాగరాజు,డి. రవిబాబు తదితరులు పాల్గొన్నారు







# ప్రపంచ వ్యాప్తంగా అద్భుతంగా సింగరేణి విస్తరిస్తాం

■ ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క















**కొత్తగూడెం మే 31 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెంలో 3ఇంక్లైన్ శనివారం నూతనంగా నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం, ఏరియా వర్క్ షాప్ లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక, ఇంధనశాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివారవు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ సింగరేణి తెలంగాణ రాష్ట్రానికి తల మానికం అని, ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కార్మికులకు అభినందనలు తెలిపారు.సింగరేణి పరి వాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు గనుల బ్లాకులను ఇతర సంస్థలకు వెళ్లకుండా సింగరేణికి ఆ బ్లాకులు వచ్చేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అద్భుతంగా సింగరేణి విస్తరిస్తాం, విస్తరణకు అవసరమైన సమాచారం, సూచనలకు నిపుణుల కమిటీ ని నియమించాం, నివేదిక రాగానే కార్యాచరణ చేపడతామన్నారు.

వంద సంవత్సరాల పైబడిన అనుభవం ఉన్న సింగరేణిని లాభదాయకమైన టెక్నికల్, మినరల్స్ తవ్వే ఆలోచనలో ఉన్నామని, రాబోయే 30 సంవత్సరాల కాలం పాటు 22 మిలియన్ టన్నుల బొగ్గును వెలికి తీసేందుకు కొత్త గనులు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. సింగరేణి కార్మికుల రక్షణే ప్రధాన ధ్యేయమని ఆ తరువాతే వ్యాపారమన్నారు. సింగరేణి కార్మికులు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతే కోటి రూపాయల ప్రమాద బీమా తో పాటు కారుణ్య నియామకం చేపడుతున్నాం. దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డని భట్టి వివరించారు. సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ఈ రోజు ఎంతో ఆనందకరమైన రోజు సింగరేణి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, సహాయ సహకారాలు, ప్రోత్సాహం ఉంటుందన్న భరోసా నింపేందుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మన ప్రియతమ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు కు సింగరేణీయులందరి తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. సింగరేణి తెలంగాణ కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోంది. సింగరేణి ఉత్పత్తి చేసి సరఫరా చేస్తున్న బొగ్గుతో దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు సిమెంట్, స్పాంజ్ ఐరన్, హెవీ వాటర్ ప్లాంట్, సిరామిక్స్, ఫార్మా తదితర 2 వేల కంపెనీల మనుగడ కోసం అక్కడ పనిచేస్తున్న లక్షలాది మంది ఉపాధికి బాటలు వేస్తోందని వివరించారు. సింగరేణి అంటే బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీగా చాలా ఏళ్లుగా గుర్తింపు ఉంది. కానీ నేడు మనం చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి కాలరీస్ అంటే థర్మల్,సోలార్ విద్యుత్, ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ తనదైన మార్కును చాటుతోందన్నారు. దేశంలోని బొగ్గు సంస్థల్లో థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టిన తొలి బొగ్గు కంపెనీగా గుర్తింపు పొందింది. రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి థర్మల్ ప్రాజెక్టు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. కొత్తగూడెం 3ఇంక్లైన్ వద్ద నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం, ఏరియా వర్క్ షాప్ లకు దాదాపుగా 7.66 కోట్ల వ్యయంతో నిర్మించామని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్, ఎఐ సి సి నాయకుడు, ఎస్సి ఎస్టి, ఓబిసి నేషనల్ కోర్డినేటర్ కొప్పుల రాజు, సింగరేణి సిఎస్పి బి. రోహిత్ రాజు, డైరక్టర్(ఈఎం) డి.సత్యానారాయణ రావు , డైరక్టర్(ఆపరేషన్ )ఎల్.వి. సూర్యనారాయణ ,డైరక్టర్(పా), (పిపి) కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం ఏఐటియూసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య,ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి జనరల్ సెక్రటరీ బి.జనక్ ప్రసాద్, సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ పి. రాజీవ్ కుమార్, ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున రావు, వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు

# వ్యవసాయ విత్తనాల కొనుగోలు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మే 31:** వానాకాలం 2025 కి గాను పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసి, శ్రీ తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ నేషనల్ సీడ్ కార్పొరేషన్ విత్తనాల ద్వారా పంపిణీ చేయడానికి వ్యవసాయశాఖ ఒప్పందం చేసుకొన్నది. ఇప్పటివరకు 89,302.10 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా పంపిణీకి సిద్ధం చేయగా, ఇప్పటివరకు 1,17,912 మంది రైతులు 56,262.10 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను కొనుగోలు చేయడం జరిగింది. ఇంకా రాష్ట్ర వ్యాప్తంగా 33,040 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో కలవు. ఐతే నేషనల్ సీడ్ కార్పొరేషన్ తమకు కేటాయించిన జిలుగ విత్తనాల ఇండెంట్ కు బదులు ఇతర రాష్ట్రాలలో పంపిణీ చేస్తున్న 5 రకాల విత్తనాలు గల 5%న్ర% కిట్లను (ఏదైతే పచ్చిరొట్టగా వినియోగించవచ్చో) సరఫరా చేయడానికి ముందుకు రాగా, రాష్ట్ర వ్యవసాయ మంత్రివర్యుల ఆదేశాల మేరకు, రైతులకు ఎక్కడా అసౌకర్యం జరగకుండా వాటిని కూడా తెప్పించి అందుబాటులో ఉంచడం జరుగుతున్నది. ఇప్పటికే నేషనల్ సీడ్ కార్పొరేషన్ 750 ఎన్. ఎస్.సి కిట్లను పంపిణీ చేసింది. ఈ కిట్ ధర 635 రూపాయలు. ఒక ఎకరానికి రెండు కిట్లు వాడితే సరిపోతుంది. ఇంకా 5000 కిట్లను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నది. ప్రతి సంచిలో ఒక కిలో జీలుగ, ఒక కిలో జనుము, ఒక కిలో మొక్కజొన్న, 0.5 కిలోజొన్న, 0.5 కిలోబొబ్బర్లు ఒక కిలో గోరుచిక్కుడు విత్తనాలు ఉంటాయి. ఈ కిట్లో ఉన్న ఐదు రకాల విత్తనాలు పచ్చిరొట్టగా వాడటం వలన భూసారం పెరగడంతో పాటు కలుపు నివారణ భూమిలో నీటి నిలుపుదల సామర్థ్యం పెరుగుతుందని మంత్రి పేర్కొన్నారు

# సుపరిపాలనకు ప్రతిరూపం మరాఠా రాణి అహల్యబాయి హెూల్కర్

## భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి ఇన్చార్జి మాధవరం కాంతారావు

## అహల్య బాయి 300వ జయంతి ఉత్సవాలకు కార్యాచరణ సిద్ధం

## జూన్ 1న,ఉదయ జగ్జీవన్ రాం విగ్రహం నుండి శోభాయాత్ర



**కూకట్‌పల్లి, మే 31, (నవభూమి ప్రతినిధి) :** సుపరిపాలనకు ప్రతిరూపంగా మరాఠా రాణి అహల్యాబాయి హెూల్కర్ నిలిచిందని భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మాధవరం కాంతారావు అన్నారు, ధర్మ పరిరక్షణకు, సుపరిపాలనకు, మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనమైన మరాఠా మాల్వా సామ్రాజ్యపు హెూల్కరు వంశ మహారాణి, రాజమాత, పుణ్యశ్లోక శ్రీ అహల్యాబాయి హెూల్కర్ 300వ (త్రిశత) జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జూన్ ఒకటవ తేదీన, ఆదివారం ఉదయం పది గంటలకు, బాలానగర్న ర్సాపూర్ చౌరస్తా, బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుండి రాజు కాలనీ, అంబేద్కర్ విగ్రహం, వరకు శోభాయాత్ర ర్యాలీ చేపడుతున్నట్లు కాంతారావు పేర్కొన్నారు, ఈ ర్యాలీలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్, తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు యన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్, మాధవి, జయశ్రీ, మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ యస్.మల్లారెడ్డి లు పాల్గొంటారన్నారు. ఎన్నో హిందూ దేవాలయాలను, దర్మశాలలను నిర్మించి సనాతన హిందూ ధర్మ పరిరక్షణ చేసిన వీరవనిత అహల్యాబాయి హెూల్కర్ గారి చరిత్రను నేటితరానికి తెలియజేస్తూ కొనసాగే శోభాయాత్రలో ప్రతిఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కాంతారావు పిలుపునిచ్చారు.

# కల్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్-నవభూమి :** ఉప్పల్ ఎమ్మార్వో కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 122 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణిరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సునీల్ కుమార్, ఆర్ ఐలు ఎం,అశ్విని గౌడ్,సామ్సన్ పాల్, జూనియర్ అసిస్టెంట్లు నాగలక్ష్మి, అనంత రాములు, అలివేలు, వెంకన్న, లక్ష్మి, విజయ లక్ష్మి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# కిన్నెరసాని గురుకులంలో శ్రమదానం చేసిన రెవెన్యూ మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి

■ మొక్క నాటిన మీనాక్షి నటరాజన్









**కొత్తగూడెం / పాల్వంచ మే 31 నవభూమి ప్రతినిధి:** మండలంలోని కిన్నెరసాని వద్ద గల గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబా బాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం

■ టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు పిలుపు

■ నమోదు కొరకు ప్రచార జాతా





**పాల్వంచ టౌన్ మే 31 నవభూమి ప్రతినిధి:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం . వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా పాల్వంచ మండలంలోని రంగాపురం, జగన్నాధపురం, బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, దమ్మపేట సెంటర్ తదితర ప్రాంతాలలో జీపు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచాలని కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులనుకాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియచేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని అన్నారు. గుడి, మసీదు, చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియచేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని, టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు జిల్లాలో ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియచేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు -మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార జాతాలో రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ . వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి ఎస్కే. పాషా, పాల్వంచ మండల అధ్యక్షులు ఏ. విజయభాస్కర్, సీనియర్ ఉపాధ్యాయులు ఏ. నరసింహారావు, మండల బాధ్యులు హరి సింగ్, ఈరు, కృష్ణ, రహీముద్దీన్, ములకలపల్లి మండల అధ్యక్షులు కిషోర్, అంబ్రిక జాదవ్, ఎన్. శ్రీనివాస్, ఎం. రాజులు, అశ్వాపురం మండల బాధ్యులు బి. మంగీలాల్, లు తదితరులు పాల్గొన్నారు